# వయోవిభాగం : 3-5
## పోటీ విభాగం 1 - చిట్టి పొట్టి పాటలు

### 1. పువ్వులు

మల్లె రంగు తెల్లన
మందారం ఎర్రన
చేమంతులు పచ్చన
చిట్టితల్లి తెలుసునా !

సంపంగి సన్నజాజి
బంతిపువ్వు విరజాజి
కనకాంబరమన్నవి
తెలుగు తోట పువ్వులివి !!

### 2. అంకెలు

నాన్న తెచ్చెను గారెలు రెండు
ఉడుతకు ఒకటి బుడుతకు ఒకటి
మామ తెచ్చెను మామిడిపళ్ళు
ఉడుతకు రెండు బుడతకు రెండు
తాత తెచ్చెను గారెలు ఆరు
ఉడుతకు మూడు బుడతకు మూడు
అమ్మ పోసెను దోసెలు బోలెడు
ఉడుతకు ఇన్ని బుడుతకు ఎన్ని

### 3. వారాల పాట

ఆటలు పాటలు ఆదివారం
సోకులు సొగసులు సోమవారం
మాటా మంతీ మంగళవారం
బుద్ధులు సుద్దులు బుధవారం
గుజ్జనగుండ్లు గురువారం
చుట్టాలు పక్కాలు శుక్రవారం
సంతోషం సరదాలు శనివారం

### 4. బడి పిల్లలు

పిల్లలు బడికి వచ్చారు
పలక బలపం పట్టారు
రాతలు చాలా రాశారు
బొమ్మలు ఎన్నో గీశారు
అందరూ జట్టుగా చేరారు
ఆటలు ఎన్నో ఆడారు
బహుమతు లెన్నో గెలిచారు
అందరి మెప్పులు పొందారు

### 5. బడి నుండి అమ్మ ఒడికి

బడికి మనము వెళ్దాం
ఆటలెన్నో ఆడుదాం
పదములెన్నో పలుకుదాం
పాటలెన్నో పాడుదాం
అక్షరాలు దిద్దుదాం
అమ్మ ఒడిని చేరుదాం

### 6. మంచి పాపాయి

చిట్టి పొట్టి పాపాయి
మంచి మాటలు వినవోయి
పొద్దున్నే మనము లేవాలి
పళ్ళు బాగా తోమాలి
చక్కగా స్నానం చేయాలి
ఉతికిన బట్టలు కట్టాలి
తల్లితండ్రులను కొలవాలి
అమ్మకు సాయం చేయాలి !
వేళకు బడికి పోవాలి
శ్రద్ధగా పాఠం చదవాలి
అల్లరి పనులు మానాలి
ఆటలు బాగా ఆడాలి
సోమరితనము వీడాలి
చక చక  పనులు చేయాలి
పెద్ద చదువులు చదవాలి
గొప్ప పేరును తేవాలి!!

## 7. ఇల్లు ఎక్కడ

రామచిలుక ఇల్లు ఎక్కడ
చెట్టు తొర్రలే నా ఇల్లు
పిచ్చుక పిల్ల ఇల్లెక్కడ
వేలాడే గూడే నా ఇల్లు
కాకమ్మ కాకమ్మ ఇల్లు ఎక్కడ
ఎత్తైన చెట్టుపై నా ఇల్లు
నాగరాజు ఇల్లు ఎక్కడ
చీమల పుట్టే నా ఇల్లు
సింహం మామ ఇల్లెక్కడ
కొండ గుహలే నా ఇల్లు
నత్తగుల్లమ్మ ఇల్లు ఎక్కడ
నాతోనే ఉంటుంది నా ఇల్లు

## 8. కోతి బావకు పెళ్ళంట

కోతి బావకు పెళ్ళంట
కొండ కోన విడిదంట
కుక్క నక్కల విందంటా
ఏనుగు వడ్డన చేయునట
కోడి కోకిల కాకమ్మ
కోతి పెళ్ళికి పాటంట
నెమళ్ళు నాట్యం చేయునటా
ఒంటె డోలు వేయునట
ఎలుగు వింతలు చూచునట
పెళ్ళి పీటలపై కోతి బావ
పళ్ళూ ఇకిలించి ఎగురునట.

## 9. మన జెండా

ఎగురవే ఎగురవే ఎగరవే మన జెండా
ఎంత ఎత్తు ఎగిరినా ఎదురు ఏమున్నదే
ఈ నీరు ఈ గాలి ఈ వెలుగులన్నీ
ఏ ఒక్కరి సొమ్ముగను వర్ధిల్లరాదని
సమతా మమతల హక్కులు సర్వులకు సమమని
నీతి నిజాయితీ నీ ఎత్తు ఎదగాలి

ఎగురవే ఎగురవే ఎగరవే మన జెండా
ఎంత ఎత్తు ఎగిరినా ఎదురు ఏమున్నదే
ఈ దేశం నాదేశం ఈ భారతదేశం

*ఏ నేతలదీకాదు ఈ భరత ఖండం*
*సుజలాం సుఫలాం అంటూ గొంతెత్తి పాడుదాం*
*ఈ భారత దేశంలో సమైక్యతను చాటుదాం*

## *10. దేశభక్తి గేయం*

*ఏ దేశమేగినా ఎందుకాలిడినా*
*ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనిన*
*పొగడరా నీ తల్లి భూమి భారతిని*
*నిలుపరా నీ జాతి నిండు గౌరవము*

*పృధివి దివ్యౌషధుల్ పిదికెరా మనకు*
*కానల కస్తూరి కాచెరా మనకు*
*అవమానమేలరా అనుమానమేలరా*
*భారతీయుడనంచు భక్తితో పాడరా*